ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -315 పేజీలు - 08 వెల - 04/-

శనివారం 4 అక్టోబర్ 2025

## ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం..



- రాజస్థాన్‌లో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పర్యటన
- ఉగ్రవాదం ఆపకుంటే పాక్‌ను తుడిచిపెడతామన్న సైన్యాధిపతి
- గతంలోలా ఈసారి సంయమనం చూపబోమని స్పష్టీకరణ
- పాకిస్థాన్ ఉనికిపైనే ఆలోచించేలా చర్యలు ఉంటాయని హెచ్చరిక
- ఎలాంటి పరిస్థితికైనా సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపు

2లో.




# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ

## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం...

**అమరావతి,అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల సంక్షేమంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సుమారు 20 అజెండా అంశాలపై కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. మిగతా 2లో...

- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల ఆర్థిక సాయం అందించే పథకానికి ఆమోదం
- అమరావతి అభివృద్ధి పనుల వేగవంతానికి ఎస్‌పీవీ ఏర్పాటు
- రాజధానిలో మిగిలిన భూముల సేకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- టెక్ హబ్‌ల ఏర్పాటుకు 'లిఫ్ట్' పాలసీకి అనుబంధ ప్రతిపాదనల ఆమోదం
- ఈ నెల 16న ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రులకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో కారవాన్ టూరిజం పథకానికి మంత్రివర్గం ఆమోదం





## అంబేద్కర్ విగ్రహానికి అవమానం.. సీఎం చంద్రబాబు సీరియస్

- చిత్తూరు జిల్లా దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు
- విగ్రహం పక్కనున్న షెడ్డుకు మంట పెట్టడంతో ఘటన
- గ్రామంలో ఉద్రిక్తత, దళిత సంఘాల నిరసన
- ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

2లో.

అందరం కలసి ఉండాలన్నదే

## అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

**హైదరాబాద్,అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. మిగతా 2లో...



## భారీ వర్షాలు

### ఉత్తరాంధ్ర జిల్లాల్లో నలుగురు మృతి

- భారీ వర్షాల మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం
- ఒడిశా వర్షాలతో వంశధార నదికి భారీగా వరద ప్రవాహం
- ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు సీఎం హెచ్చరిక

**విశాఖపట్టణంఅక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:** ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వేర్వేరు ఘటనల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మిగతా 2లో...



## హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్

విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

కీలక వ్యాఖ్యలుచేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్



**హైదరాబాద్,అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:** విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. మిగతా 2లో...

## కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

సీఎం రాకతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి



**–వంగూరుఅక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:** విజయదశమిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లికి గురువారం చేరుకున్నారు. ఈనేపథ్యంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి చేరుకొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో...




2లో.

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టుల కట్టడికి ఏపీ సర్కార్ కీలక చర్యలు

- ఐదుగురు మంత్రులతో కమిటీ వేసిన ఏపీ ప్రభుత్వం
- కమిటీలో లోకేశ్, సత్యకుమార్, నాదెండ్ల, కొలుసు, అనిత
- కమిటీకి కన్వీనర్‌గా పౌర సంబంధాల శాఖ కమిషనర్

## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ పరీక్షలు
- జనవరి 27 నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- ముందస్తు ప్రణాళిక కోసమే షెడ్యూల్ వెల్లడి
- అవసరమైతే తేదీల్లో మార్పులు ఉండొచ్చని స్పష్టీకరణ




2లో.

# ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం..

న్యూఢిల్లీ, **అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, పాకిస్థాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టకపోతే, పాకిస్థాన్‌ను ప్రపంచపటం నుంచే లేకుండా చేస్తామని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. దేవుడి అనుమతి ఉంటే అలాంటి అవకాశం త్వరలోనే లభిస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
రాజస్థాన్‌లోని అనుప్‌గఢ్‌లో ఉన్న ఆర్మీ పోస్టును సందర్శించిన సందర్భంగా ఆయన సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసారి తాము గతంలోలా సంయమనం పాటించబోమని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0'లో ఉన్నట్లుగా కాకుండా, ఆపరేషన్ సిందూర్ 2.0లో పాకిస్థాన్‌పై మరింత తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.
భవిష్యత్తులో తాము తీసుకునే చర్యలు, పాకిస్థాన్ తన ఉనికి గురించి ఆలోచించేలా చేస్తాయని జనరల్ ద్వివేది వ్యాఖ్యానించారు. భూమిపై ఉండాలనుకుంటే పాకిస్థాన్ తక్షణమే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపాలని గట్టిగా చెప్పారు. ఈ సందర్భంగా సైనికులు ఎలాంటి పరిస్థితులకైనా సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

### పాకిస్థానే కాల్పుల విరమణ కోరింది.. ట్రంప్ గొప్పలు చెప్పొద్దు: ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్

ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ కోసం పాకిస్థానే భారత్‌ను అభ్యర్థించిందని, ఇందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం ఏమాత్రం లేదని భారత వాయుసేన చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన అమెరికా తయారీ ఎఫ్-16, చైనా తయారీ జె-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ తెలిపారు. ఈ చర్యలో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశామని అన్నారు. భారత సైనిక శక్తిని, కచ్చితత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఆపరేషన్‌లో భారత విమానాలు ధ్వంసమయ్యాయంటూ వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. అది కేవలం పాకిస్థాన్ పౌరులను తప్పుదోవ పట్టించేందుకు పాక్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారం అని కొట్టిపారేశారు. "మేం 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించాం. ఆ తర్వాత వారే (పాకిస్థాన్) కాల్పుల విరమణ కోసం అడిగారు" అని ఏపీ సింగ్ వివరించారు. దాదాపు 100 గంటల పాటు సాగిన ఈ ఘర్షణలో పాక్ క్షిపణులు, డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు.
భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఘనత తనదేనని, వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో తానే దీనిని సాధించానని ట్రంప్ పదేపదే చెబుతున్న నేపథ్యంలో వాయుసేన చీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదే సమయంలో, భవిష్యత్ యుద్ధాల స్వరూపంపై కూడా ఆయన హెచ్చరించారు. "తదుపరి యుద్ధం గతంలో జరిగిన వాటికి భిన్నంగా ఉంటుంది. మనం ఇప్పటి నుంచే భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. గత నెలలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు భవిష్యత్ యుద్ధాలను నిర్దేశిస్తాయని చెప్పిన విషయం తెలిసిందే.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలుస్తూ రూ. 15,000 ఆర్థిక సాయం అందించే పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల నుంచి డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. "ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సాయం వారి జీవనోపాధికి భరోసా ఇస్తుంది" అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది డ్రైవర్లు లబ్ధి పొందనున్నారు.

### అమరావతి నిర్మాణానికి కీలక అడుగులు

రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు కేబినెట్ రెండు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. మొదటిది, అమరావతిలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఎస్‌పీవీ ద్వారా నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో పాటు, ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాని మిగిలిన భూములను భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### టెక్నాలజీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం

రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్)' పాలసీ 2024-29కి సంబంధించిన అనుబంధ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ఇది ఐటీ, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు 'కారవాన్ టూరిజం' పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### ప్రధాని పర్యటన, ఇతర నిర్ణయాలు

ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై కూడా కేబినెట్ భేటీలో చర్చించారు. కర్నూలులో జరగనున్న ఎన్‌డీఏ ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా అవగాహన సభలు నిర్వహించాలని మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో పాటు జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలన్నీ 'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# ముగిసిన దేవరగట్టు బన్ని ఉత్సవం.

## ముగ్గురు మృతి- ఐదుగురి పరిస్థితి విషమం -వంద మందికి పైగా గాయాలు

హొళగుంద / కర్నూలు, **అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
అరసాల పల్లకీలో ఊరేగే దేవతామూర్తుల పూజా ఉత్సవం, రక్తమోడే కర్రల సమరంగా మారింది. కర్నూలు జిల్లా హొళగుంద మండలంలోని దేవరగట్టు గ్రామంలో ప్రతీ ఏటా దసరా సందర్భంగా నిర్వహించే బన్నీ ఉత్సవం ఈసారి తీవ్ర హింసాత్మకంగా మారింది. మూడు గ్రామాల భక్తులు ఒకవైపు, ఏడుగ్రామాల భక్తులు మరోవైపు బద్దలయే కర్రలతో తలపడటంతో 100 మందికి పైగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల్లో ఒకరు హొళగుంద మండలం అరికెర గ్రామానికి చెందిన కోసిగి తిమ్మప్ప, ఆలూరు కి చెందిన నాగరాజు గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

### అర్ధరాత్రి బన్నీ యాత్ర ఆరంభం

గురువారం అర్ధరాత్రి బన్నీ ఉత్సవం, భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైనా, క్రమేపే ఉద్రిక్తతలకు దారి తీసింది. దేవతామూర్తులు మాళమ్మ, మల్లేశ్వరస్వామి విగ్రహాలను తమ గ్రామానికి తీసుకెళ్లాలనే పోటీ మధ్య భక్తుల గుంపులు పరస్పరం తలపడ్డాయి.





### ఘర్షణ కేంద్రంగా మారిన క్షేత్రం

భక్తుల మధ్య తలెత్తిన కర్రల సమరం ఈ క్రింది గ్రామాల మధ్య సాగింది
నెరణికి, కొత్తపేట, నెరణికి తండా ఈ మూడు గ్రామాలు, బిలేహాల్, ఆలూరు, సులువాయి, ఎల్లార్తి గ్రామాలు రెండు వర్గాలుగా విడిపోయాయి. ఈ వర్గాల మధ్య ఘర్షణను అరికట్టేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. .ఈసారి బన్నీ ఉత్సవానికి రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. పర్వత ప్రాంతం, బాటలు సంకుచితంగా ఉండటంతో తలెత్తిన తోపులాట, ఉద్దండంగా ఉపయోగించిన కర్రలతో కొట్టుకున్న ఘటనలు తీవ్రతరంగా మారాయి.

### 800 మందితో భారీ బందోబస్తు

హింసాత్మక ఘటనలను అడ్డుకునేందుకు ముందస్తుగా 800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, పెద్ద ఎత్తున భక్తులు చేరుకోవడం, ఘర్షణ ఊహించదగిన స్థాయిలో ముదిరిపోవడంతో బందోబస్తు విఫలమయ్యినట్టు కనిపించింది.

# అంబేద్కర్ విగ్రహానికి అవమానం.. సీఎం చంద్రబాబు సీరియస్

చిత్తూరు **అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
చిత్తూరు జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం కలకలం రేపింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. దోషులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.
వివరాల్లోకి వెళితే... దేవళంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆనుకుని ఉన్న ఓ షెడ్డుకు కొందరు ఆగంతుకులు గురువారం రాత్రి నిప్పు పెట్టారు. ఈ మంటలు క్రమంగా విగ్రహానికి వ్యాపించడంతో విగ్రహం పాక్షికంగా దెబ్బతింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక దళిత సంఘాలు, నాయకులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా**
ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జాతీయ నాయకుల విగ్రహాలకు అవమానం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు ఉన్నతాధికారులు దేవళంపేట గ్రామానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

అమరావతి,**అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్‌లో 2026 సంవత్సరంలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డుశుక్రవారం ప్రకటించింది. విద్యార్థులు పరీక్షలకు ముందుగానే ప్రణాళికతో సన్నద్ధమయ్యేందుకు వీలుగా ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై మార్చి 24 వరకు కొనసాగుతాయి.విడుదల చేసిన టైమ్‌టేబుల్ ప్రకారం, ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23న, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24న మొదలవుతాయి. అన్ని పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్, ఆర్ట్స్, కామర్స్ గ్రూపులకు సంబంధించిన పూర్తి సబ్జెక్టుల వారీగా టైమ్‌టేబుల్‌ను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ **bie.ap.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
థియరీ పరీక్షల కంటే ముందే ప్రాక్టికల్ పరీక్షలను పూర్తి చేయనున్నట్లు బోర్డు తెలిపింది. జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. వొకేషనల్ కోర్సుల వారికి మాత్రం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. వొకేషనల్ ప్రాక్టికల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో ఆదివారాలతో సహా నిర్వహిస్తామని పేర్కొంది. అయితే, ఇది కేవలం తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని ఇంటర్ బోర్డు కార్యదర్శి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా స్పష్టం చేశారు. ప్రభుత్వ సెలవులు లేదా ఇతర కారణాల వల్ల తేదీలలో మార్పులు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని సూచించారు.

# ఉత్తరాంధ్ర జిల్లాల్లో నలుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)
మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆదేశించారు.విశాఖపట్నం నగరంలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో మరొకరు వర్షాల కారణంగా మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఉత్తరాంధ్రలో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువన ఉన్న ఒడిశా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నదులకు వరద పోటెత్తుతోంది. వంశధార నదిలోకి 1.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, గొట్టా బ్యారేజీకి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లి బ్యారేజీకి 44 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని శ్రీకాకుళం కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల వల్ల విరిగిపడిన చెట్లలో 90 శాతం వరకు తొలగించి, రహదారులను పునరుద్ధరించినట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రభావిత జిల్లాల్లో 90 శాతం విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్లు నివేదించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి అధికారులను గట్టిగా హెచ్చరించారు.

# హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్

(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారావు తదితరులు స్వాగతం పలికారు.

# కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం జమ్మి కార్యక్రమం, అలయ్ బలయ్ ను నిర్వహించారు. కాగా, కొండారెడ్డిపల్లి గ్రామానికి రూ.200 కోట్ల అభివృద్ధి పనులను చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో.. పాలశీతలీకరణ కేంద్రం, బీసీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమిటీ హాల్, గ్రంథాలయం, గ్రామపంచాయతీ, పిల్లల ఆటస్థలం, పాఠశాల అదనపు గదులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ సిస్టమ్, అండర్ విద్యుత్తు, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్లాంటేషన్ ఇలా చెప్పుకుంటూపోతే 19 రకాల కార్యక్రమాలను విజయవంతం చేశారని గ్రామస్తులు తెలిపారు. త్వరలో వంగూరు మండలంలో సమీకృత భవనాలు, 30 పడకల ఆస్పత్రి, రెండు లైన్ల రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు అధికారులు తెలిపారు. సాయంత్రం రోడ్డు మార్గాన తిరిగి కొడంగల్‌కు చేరుకున్నారు.

### సోషల్ మీడియాలో అసభ్య పోస్టుల కట్టడికి ఏపీ సర్కార్ కీలక చర్యలు
#### ఐదుగురు మంత్రులతో కమిటీ వేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి,**అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో పెచ్చరిల్లుతున్న అసాంఘిక పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించేలా, మతాలు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండే పోస్టులను నియంత్రించేందుకు ప్రత్యేకంగా మంత్రులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మంత్రుల కమిటీ సామాజిక మాధ్యమాల నియంత్రణకు సంబంధించి రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాలు, నిబంధనలను రూపొందించనుంది. వివాదాస్పద, విద్వేషపూరిత, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కంటెంట్‌ను అడ్డుకునేందుకు చర్యలు సిఫారసు చేయనుంది.కమిటీలో సభ్యులుగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనిత నియమితులయ్యారు.ఈ కమిటీకి సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరమైతే ఇతర ప్రభుత్వ శాఖల సహకారం, నిపుణుల సలహాలు కూడా కమిటీ తీసుకునే అవకాశం ఉంది. ఈ కమిటీ వీలైనంత త్వరగా సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయనుంది.

# రాజకీయాల్లో సంచలనం సృష్టించబోతున్న బిజెపి..!



- -స్థానిక సంస్థల్లో సత్తా చాటనున్న కమలం.
- -సేవా, పఖ్వాడ్ తో జిల్లా వ్యాప్తంగా బలోపేతం.
- - సేవా కార్యక్రమాలతో అందరి దృష్టి ఆకర్షించిన
- -జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.
- -ప్రధాని మోదీ అభివృద్ధి గడప,గడపకు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:

దేశవ్యాప్తంగా రాజకీయాల్లో బిజెపి సంచలనం సృష్టించబోతోంది.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలు దేశ,రాష్ట్ర రాజకీయాలు మారబోతున్నాయి.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో కమలదలం సంచనలం సృష్టించడానికి సిద్ధం అయింది.స్థానిక సంస్థల్లో సత్తా చాటడానికి రంగం సిద్ధం చేసుకుంది.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా గత 16 రోజులు చేసిన సేవలు ప్రజలను ఆకట్టుకుంది.రాజకీయాల్లో నాయకులు ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి అధిష్టానం చెప్పిన పనులు తూ, తూ మంత్రంగా చేసి చేతులు దులుపుకునేవారు.సేవచేయాలనే తలంపు ఒక్క బిజెపి పార్టీలో నే అన్న నిజం ప్రజలు గుర్తించేవిదంగా కమలదలం నిబద్ధతతో చేసిన పనిని హర్షిస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పఖ్వాడ్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.పర్యావరణ పరిరక్షణ, శుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి నాయకులు,కార్యకర్తల్లో జోష్ నింపుతూ సేవా కార్యక్రమాల్లో విజయం సాధించారు.ప్రధానంగా దేవాలయాల్లో అభిరుచి మధు స్వయంగా చీపురు పట్టి దేవాలయ పరిసరాల్లో చీపురుతో కసువు ఊడ్చి,నీళ్ళు చల్లి,ఆలయం గోడలు,గోపురాలు సుబ్రతా కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి అన్నదానం చేశారు.మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.జిల్లాలో పర్యటించిన అన్ని ప్రాంతాల్లో ఒకరి ప్రాణం నిలపడానికి మరొకరు రక్తదానం చేస్తే ప్రాణాలు నిలబెట్టినవరమని గ్రహించి ముందుగా అభిరుచి మధు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలవడంతో కార్యకర్తలు,ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం లో పాల్గొన్నారు.గో శాలలో ఉన్న గో మాతల ను నీటితో స్నానం చేయించి, పేడ,చెత్తా చెదారం తొలగించారు.చెంచులు అధికంగా జీవించే ప్రదేశాల్లో పర్యటించిన సమయంలో భారీ వర్షం పడుతున్న అక్కడ సరైన వసతులు,కాల్వలు,చెత్తాచెదారం అధికంగా ఉండడంతో వర్షాన్ని లెక్కచేయకుండా ఆయన వెంట వచ్చిన వాడితో కలిసి శ్రమదానం చేయడంతో గ్రామస్తులు సైతం ఆయనతో చేతులు కలిపారు.ప్రజల జీవనాధారణానికి వాతావరణం,గాలి ముఖ్యం కావడంతో అమ్మ పేరిట జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటారు.దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ రూపంలో ప్రజలకు అందించిన పెద్ద పండుగ ను ప్రజలందరికీ తెలిసేవిదంగా గడప,గడపకు వెళ్ళి జీఎస్టీ తగ్గించడం వల్ల నిత్యవసర వస్తువులు తగ్గుదలకు వివరించారు.ప్రతి పేదవారికి జీఎస్టీ తగ్గించడం వల్ల దాదాపు 2 వేలు ఆదావుతున్న విషయాన్ని తెలియజేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఇండియా వైపు చూసే విధంగా ప్రధాని తీసుకునే నిర్ణయాలు ప్రజలందరూ హర్షిస్తున్నారు.ఆపరేషన్ సిందూర్ తో అన్ని దేశాలు ఇండియా వైపు చేసేవిధంగా చేశారన్నారు.అగ్రరాజ్యం అమెరికా భారత్ పై వేసిన భారీ సుంకాలకు ఆదరక,బెదరక భారతీయుల ఆనందమే నా ఆనందం అని క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ప్రజల శ్రేయస్సే ముఖ్యమని అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ చాలా వెనుకబడ్డ శృతిలో ఆపద్భాందవుడిలా అభిరుచి మధు పార్టీలో కన్వీనర్గా బాధ్యతలు చేపట్టడంతో బిజెపి పార్టీ అంచెలంచెలుగా బలోపేతం చేస్తూ వచ్చారు.పట్టణ,గ్రామీణ స్థాయిలో ఎన్నికల ముందు ఊరూరా తిరుగుతూ అలుపెరగని యోధుడిలా ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ వచ్చారు.ప్రజలకు ,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ముందుకు నడిచారు.అభిరుచి మధు చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు గా అభిరుచి మధు కు పగ్గాలు ఇచ్చింది.పార్టీ తనపై పెట్టిన భారీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అప్పట్లో రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి నంద్యాల లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి సత్తా చాటుకున్నారు.ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షులుగా పి.వి. ఎన్.మాధవ్ పదవి చేపట్టడంతో రాయలసీమలో బీజేపీ పార్టీ పట్టు సాధించేందుకు ఆయన మొదటగా నంద్యాలలో ర్యాలీ,కార్యకర్తల్లో జోష్ నింపుతూ స్థానిక సంస్థల్లో కూటమి ఒప్పందం ప్రకారం వచ్చే సైట్లలో నిలబడ్డ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.కూటమి ఒప్పందం ప్రకారం నంద్యాలలో బిజెపి కి నేతలు సహకరించకపోయినా అధిష్టానం అండదండలతో పార్టీకి గుర్తింపు తెచ్చేదిశగా అభిరుచి మధు పావులు కదుపుతున్నారు.జిల్లా వ్యాప్తంగా బూతు కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో బిజెపి జెండా కనపడే విధంగా చేశారు.రాజకీయాల్లో పెను సంచలనానికి నాందిగా అభిరుచి మధు చాప కింద నీరులా రోజు,రోజుకు పార్టీని బలోపేతం చేయడంతో కొందరు నేతల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి కేటాయించిన అభ్యర్థులను గెలిపించుకునే ద్యేయంగా రాజకీయం చేయడంలో దిట్ట అనిపించుకున్నారు.దేశ వ్యాప్తంగా బిజెపి పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరగడం పార్టీలో పనిచేస్తున్నవారికి కలిసివస్తుంది.దేశంలో బిజెపి పార్టీ అధికారంలో మరో 20 ఏళ్లు ఉంటే ప్రపంచదేశాల మాదిరిగా అభివృద్ధి చెందుతుంది.

## కొత్త పథకానికి ఉమ్మడి ప్రభుత్వం శ్రీకారం.

### ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు.

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నేడు ప్రారంభం. --నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:**

రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని, ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని, ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఉమ్మడి ప్రభుత్వం ఇవ్వనుందని. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో శనివారం ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారన్నారు.

2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధిచేకూరుతుందని,

సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించిందనీ, ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుందని,

గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి



కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టిందని, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారనీ, అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోందనీ, ఉమ్మడి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుందనీ,

**హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి,**

వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం టీడీపీ పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదనీ, అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోందన్నారు. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందనీ, అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టిందనీ, గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారనీ, గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవనీ, వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేదనీ, అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించిందని, రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని, అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందనీ, నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించిందనీ, దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగిందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ**

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయనీ, అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారన్నారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసిందనీ, వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చిందని, లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

## ఉద్యోగ కల్పనలో కూటమి ప్రభుత్వనిదే అల్ టైం రికార్డ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:**



శుక్రవారం నాడు నంద్యాల జనసేన పార్టీ కార్యాలయంలోజనసేన పార్టీ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు దండు మురళీ కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలోనే 4,71,574 ఉద్యోగ అవకాశాలు కలిపించి ఉద్యోగ కల్పనలో ఇది అల్ టైం రికార్డ్ గా కూటమి ప్రభుత్వం నిలిచింది అని అన్నారు.మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు - 15,941 ఉద్యోగాలు వివిధ ప్రభుత్వ విభాగాల్లో - 9093 ఉద్యోగాలు పోలీస్ శాఖలో - 6,100 ఉద్యోగాలు వివిధ జాబ్ మేళాలు/నైపుణ్యభివృద్ధి కేంద్రాల ద్వారా 92,149 ఉద్యోగాలు వర్క్ ఫ్రమ్ హెూమ్ ద్వారా 5,500 ఉద్యోగాలుప్రైవేట్ రంగం (పరిశ్రమలు, ఆధార శుద్ధి, పర్యటకం, ఐటీ ప్రాజెక్ట్స్) - 3,48,891 ఉద్యోగాలు, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలో వెలుగులు నింపుతు మరినో అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకుంది అని తెలియజేశారు.మన నంద్యాల లో మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ నేతృత్వం లో మెగా జాబ్ మేళాను నిర్వహించిన విషయని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమలో జనసేన నాయకులు మరాచు గురు బాబు, నాగి వెంకటేశ్వర్లు, శనిగల కిషోర్ నాయుడు, దినేష్, శ్రవణ్, అశోక్ జనసైనికుల తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లెలో డెంగ్యూ కేసు నమోదు.

**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 03:**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయింది. కొలిమి పేటకు చెందిన హుస్సేన్ భాష కుమారుడు తన్వీర్( 5) కు గత నెల సోమవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ బారినపడినట్టు వైద్యులు నిర్ధారించారు. శుక్రవారం నంద్యాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి కొలిమి పేటకు చేరుకుని వివరాలు సేకరించి, దోమలు కుట్టకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి నాయక్ పారిశుధ్య పనులు, క్లోరినేషన్ చేయించారు. మండల అధికారులు పారిశుధ్యం మీద చర్యలు తీసుకోకపోవడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయాలని కోరుతున్నారు.

## వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడుగా గోపవరం సాయినాధ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:** వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకుంటే పదవులు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ధన్యవాదాలు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక మండలి సభ్యులుగా గోపవరం సాయినాధరెడ్డి కి పదవి దక్కింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేయడానికి పార్టీని నమ్ముకున్నవారికి పదవులు ఇస్తున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాలకు చెందిన గోపవరం సాయినాధరెడ్డి కి పదవి లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి పదవులు వస్తాయన్నారు.వచ్చే సంస్థాగత ఎన్నికల్లో మరో మారు నంద్యాలలో మున్సిపల్ పీఠం దక్కించుకుంటామన్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో వైసిపి కార్యకర్తలు సైనికుడిలా గెలుపుకు కృషిచేయాలన్నారు.జగనన్న పేదలకోసం చేసిన పథకాలు ప్రతి ఇంటికి చేరవేసేలా పని చేయాలన్నారు.పార్టీలకు కార్యకర్తలే బలమని,ఆ బలాన్ని ఇంకా పెంచుకునేందుకు పదవులు రావడం మరింత బలాన్ని చేకూరుస్తుందని అన్నారు.పార్టీని నమ్ముకున్న నాకు మంచి గుర్తింపు ఇచ్చే పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అన్ని విధాలుగా సహకరిస్తున్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి కి,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## అమీన్ పీర్ దర్గా ఉరుసుకు ముఖ్య అతిథిగా మంత్రి ఫరూక్ కు ఆహ్వానం.

**నవంబర్ 5 నుండి 9వ తేదీ వరకు కడప దర్గా ఉరుసు మహోత్సవం.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబరు 03:**కడప అమీన్ పీర్ దర్గా( పెద్ద దర్గా) ఉరుసు మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను దర్గా ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్ పీర్ దర్గా ప్రతినిధుల బృందం మంత్రి ఫరూక్ ను కలిశారు. నవంబర్ 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉరుసు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి ఫరూక్ కు ప్రతినిధుల బృంద సభ్యులు వివరించారు. ఉరుసు మహోత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని , అందుకు తగినట్లుగా ఉరుసు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అమీన్ పీర్ దర్గా మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు దర్గా ప్రతినిధుల బృంద సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ దర్గా ప్రతినిధుల బృందంతో మాట్లాడుతూ కడపలో జరిగే అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవానికి తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు.

## శ్రీకాంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన వివోఏ యూనియన్.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 03:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం చే ప్రత్యేక గుర్తింపు పొందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుకాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ని ( రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్గా ఎంపికైనందున ) బోయలకుంట్ల గ్రామంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వివో ఏ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ వి నరసింహులు మాట్లాడుతూ పార్టీకివీర విధేయులుగా ఉంటూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన శ్రీకాంత్ రెడ్డి అన్నను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో వివో యూనియన్ ఆళ్లగడ్డ బ్లాక్ అధ్యక్షులు రత్నం శి రివెళ్ళ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి నాయకులు రమణ ప్రసాద్ మధు నరేష్ బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లిలో ఘనంగా దసరా వేడుకలు.

**భక్తులతో క్రిక్కిరిసిన అమ్మవారి శాలలు, దేవాలయాలు. - యాగంటి క్షేత్రంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు.**

**నందవరం చౌడేశ్వరి దేవస్థానానికి పోటెత్తిన భక్తులు. -కైప చెరువులో దుర్గమ్మ విగ్రహాల నిమజ్జనం.**





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, అక్టోబర్ 02:**
మండల కేంద్రమైన బనగానపల్లె సహా పరిసర గ్రామాల్లో దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. చివరి రోజైన విజయదశమి పర్వదినం సందర్భంగా శ్రీ వాసవీ మాత దేవస్థానాలు, దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మండలంలో కాశీ విశాలాక్ష్మి ప్రతిరూపమైన శ్రీ నందవరం చౌడేశ్వరిదేవి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారు శ్రీ చౌడేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయం ఎదురుగా ఉన్న శమీ వృక్షానికి ఆలయ పాలక యంత్రాంగం ఆద్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలి వచ్చి ఆయుధపూజ, శమీ వృక్షానికి పూజలు చేసారు. ఇక బనగానపల్లె పట్టణంలో వేకువ జామునుంచే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ సుంకులమ్మ దేవాలయం, పెద్దమ్మ తల్లి మండపం,యాగంటిపల్లె శ్రీ శిరిడిసాయి ఆశ్రమంతో పాటు పలు రామాలయాలకు వెళ్లి ప్రజలు పూజలు చేసి శమీ వృక్షానికి ప్రదక్షిణలు చేసారు . స్థానిక కొండపేట, మంగళవారం పేట శ్రీ వాసవి మాత దేవస్థానాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉత్సవ విగ్రహాలక శమీ చెట్టు వద్దకు విగ్రహాలను తీసుకెళ్లి పూజలు చేశారు.



### కైప చెరువులో దుర్గమ్మ విగ్రహాల నిమజ్జనం.

అలాగే పట్టణంలో ఈ ఏడాది గణేష్ విగ్రహప్రతిష్ఠ తరహాలో పలు చోట్ల దుర్గాదేవి మండపాలు ఏర్పాటుచేసి ఘనంగా నవరాత్రి మహోత్సవాలు నిర్వహించి సాయంత్రం ఊరేగింపుగా తీసుకవెళ్లి కైప చెరువులో నిమజ్జనం చేశారు.

### నందవరం చౌడేశ్వరి సన్నిధిలో ముగిసిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు,దేవస్థానంకు పోటెత్తిన భక్తులు.

బనగానపల్లె మండలంలోని శ్రీ కాశీ విశాలాక్ష్మి ప్రతిరూపమైన నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవస్థానంలో గత నెల 22 ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజులు పాటు శ్రీ చౌడేశ్వరిఅమ్మవారు రోజుకొక అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చారు పదో రోజు విజయదశమి రోజున శ్రీ చౌడేశ్వరి నిజరూపమైన శ్రీ చౌడేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేక%శీ%, నిత్యార్చన విశేష పూజా క్రతువులు నిర్వహించి యాగశాల నందు ఆవాహిత దేవతా పూజలు నిర్వహించి కలశ ఉద్వాసన గావించారు .సాయంత్రం శమీ పూజ ,సింహ వాహనం సేవ గ్రామోత్సవం తో ఉత్సవాలు పరి సమాప్తి అయ్యాయి. కార్యక్రమంలో ఆలయ అసిస్టంట్ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారిణి ఎన్ శ్రీనివాస రెడీ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి పాల్గొని భక్తులకి ఎటువంటి ఇబ్బందీ లేకుండా పర్యవేక్షించారు.భక్తులకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### యాగంటి క్షేత్రంలో దసరా సంబరాలు స్వామివార్ల పల్లకి సేవ, శమీ వృక్ష దర్శనం.

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో దసరా సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి, ఆలయ ప్రాంగణంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. అనంతరం విగ్రహాలను సమీపంలోని శమీవృక్షం వద్దకు తీసుక వచ్చి శమీపూజలు చేశారు. ఆలయ ఈవో పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, దేవేంద్ర శర్మ, సత్యనారాయణ శర్మ, కిషోర్ శర్మ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్.

**రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన.**

**బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ అక్టోబర్ 03:**

నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు వాహన తనిఖీలు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు ,సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా “శక్తి” మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 అందుబాటులో ఉంటుంది.అత్యవసర సమయంలో బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాల్లో, లే-అవుట్లు, గ్రామ/ పట్టణ శివారు ప్రాంతాల్లోను, మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూన్న వారిపై పోలీసు అధికారులు డ్రోన్లతో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగింది.

## స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 03:** డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి మరియు శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.
ప్లాస్టిక్ విచ్చవిడిగ వాడటం వల్ల వాతవరణ కాలుష్యం, కాలుష్య కోరల్లో చిక్కుకున్న ప్రకృతిని,భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. - మహాత్మా గాంధీ నినాదంతో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో ‘స్వచ్ఛతా హీ సేవా’ కార్యక్రమాలు ప్రజలు నిరంతరం నిర్వహించాలని ప్రతిఒక్కరు మొక్కలు నాటి మహావృక్షాలుగా చేసి, ప్లాస్టిక్ ని వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవడం కంపోస్ట్ షెడ్లలో తడి, పొడి చెత్తను వేరు చేయాలి. చెత్త నుంచి ప్లాస్టిక్, గాజు, ఇతర వస్తువులు వేరుచేయాలి. మిగిలిన తడిచెత్త వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చాలి. ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించేలా ప్రత్యేక చర్యలు చేయాలి. వస్త్ర సంచులు వినియోగించేలా అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతా ప్రాధాన్యంపై విద్యాలయాల్లో విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం. స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలసిన అవస్యకత ఉన్నతని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మన దేశ పౌరులను భాగస్వాములుగా చేయడమే కాకుండా.. స్వచ్ఛతా కార్యక్రమాల్లో వారిని చురుగ్గా పాల్గొనే విధంగా అవగాహణ కల్పించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.
1) శ్రీ”మోహన్ దాస్ కరంచంద్ గాంధీ” 1869 అక్టోబర్ 2 వ తేదీన గుజరాత్ లోని పోర్ బందర్లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబములో జన్మించాడు. ఆయన తండ్రి పేరు కరంచంద్ గాంధీ, తల్లి పుతలీ బాయి. గాంధీ చదువు పోర్ బందర్ లోను,రాజ్కోట్ లోను కొనసాగింది.19సంవత్సరాల వయసులో (1888 లో) న్యాయశాస్త్ర విద్యాభ్యాసానికి గాంధీ ఇంగ్లాండు వెళ్ళాడు. ఆయనకు బెర్నార్డ్ షా వంటి ఫేబియన్లతో పరిచయం ఏర్పడింది. ఈ కాలములోనే ఆయన చదువూ, వ్యక్తిత్వమూ, ఆలోచనా సరళీ రూపు దిద్దుకొన్నాయి.1891లో ఆయన పట్టభద్రుడై భారతదేశానికి తిరిగివచ్చాడు. మన దేశంలో బ్రిటిష్ వారు జరుపుతున్న ఆగడాలను సహించలేక అహింసావాదంతో స్వాతంత్ర్యపోరాటం సాగించిన మహనుభావులు. ప్రజలు ఆయనను జాతిపితగా గౌరవిస్తారు. సత్యము, అహింసా గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలు.కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ,కులాలూ ఒకటే అని చాటిన ఆ మహాత్ముడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు.సత్యాగ్రహము,అహింస పాటించడానికి ఎంతో ధైర్యము కావాలని బోధించాడు.ఆయన ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు.శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ - జనవరి 30, 1948 స్వర్గస్తులైనారు.ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.
2) శాస్త్రి 1904 అక్టోబర్ 2 జన్మించారు. శాస్త్రి గాంధీజీ పిలుపుతో ఉప్పు సత్యాగ్రహఉద్యమంలో పాల్గొన్నాడు. అతను స్వాతంత్ర్య ఉద్యమానికి మద్దతుగా వ్యక్తిగత సత్యాగ్రహం నిర్వహించినందున ఒక సంవత్సరం పాటు జైలు లో ఉన్నాడు.1942 ఆగస్టు 8 న దేశ వ్యాప్తంగా ఆంగ్లేయులు భారతదేశం విడిచి పోవాలనే డిమాండ్ తో గాంధీజీ క్విట్ ఇండియాఉద్యమంలో శాస్త్రి చురుగ్గా పాల్గొన్నారు. 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలోచేరి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా తరువాత హోంమంత్రిగానే కాక ఇతర భాద్యతలను కూడా చేపట్టాడు. ఆ తరువాత మన భారతదేశానికి రెండవ ప్రధానమంత్రి అయ్యారు. శాస్త్రి నినాదమైన “జై జవాన్ జై కిసాన్” ప్రజల హృదయాల్లో గుర్తుండిపోయింది. ఆతర్వాత 1966 జనవరి 11 న స్వర్గస్తులైనారు.మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడలలో నడుద్దామని సామాజికకార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 4 అక్టోబర్ 2025

# మీ ఆరోగ్యమే మా బాధ్యత అంటున్న

## జయరామి రెడ్డి చికెన్ -ఎగ్ సెంటర్ నిర్వాకులు.

**ఘనంగా పూజా కార్యక్రమాలతో జయరామి రెడ్డి చికెన్ -ఎగ్ సెంటర్ ను ప్రారంభించిన టిడిపి నేతలు.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:**
నంద్యాల పట్టణం లో స్టేట్ బ్యాంక్ కాలని భాష్యం స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన నంద్యాలలో పట్టణంలో 3 బ్రాంచ్ జయరామి రెడ్డి చికెన్ %ఙ% ఎగ్ సెంటర్ ను ఘనంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్,రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు నరహరి విశ్వనాధ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు,అనంతరం రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలకు అందరికీ దసరా శుభాకాంక్షలు నంద్యాల పట్టణంలో జయరాం రెడ్డి చికెన్ %ఙ% ఎగ్ సెంటర్ మూడో బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేయడం అనేది శుభ పరిణామం అని కావున ప్రజలందరూ ఈ చికెన్ సెంటర్ ను ఆదరించాలని కోరుతున్నాను, అనంతరం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ మాట్లాడుతూ ముందుగా నంద్యాల పట్టణ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు ఈరోజు దసరా పండుగ సందర్భంగా మా మిత్రులు శ్రేయోభిలాషులు జయరాంరెడ్డి ,కుమారుడు హేమేశ్వర్ రెడ్డి,నంద్యాల పట్టణంలో మూడో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషకరంగా ఉందనిమొదట పట్టణంలో జయరామి రెడ్డి చికెన్ %ఙ% ఎగ్ సెంటర్ బ్రాంచ్లో 1 బాలాజీ కాంప్లెక్స్, 2 పెద్ద బండ, ప్రాంతాల్లో చికెన్ వ్యాపారంలో ప్రజలకు నాణ్యత పరమైన చికెన్ అందిస్తూ మంచి పేరుగాంచిన జయరామి రెడ్డి చికెన్ %ఙ% ఎగ్ సెంటర్ అని ఇప్పుడు మన నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలని లో3 బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందని శుభ పరిణామం అని ఈ 3వ బ్రాంచ్ కూడా మంచి వ్యాపారంతో ఉన్నత శిఖరాలు చేరాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు, అనంతరం రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి,మాట్లాడుతూ నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలని లో జయరామి రెడ్డి చికెన్%ఙ% ఎగ్ సెంటర్ 3 బ్రాంచి ప్రారంభించానని నిర్వాహకులు హేమేశ్వర్ రెడ్డి,జయరాంరెడ్డి,ప్రజల ఆరోగ్యమే మ బాధ్యత అంటూ నంద్యాల ప్రజలకు చేరువైన



వ్యాపారస్తులని కొనియాడారు జయరామి రెడ్డి చికెన్%ఙ% ఎగ్ సెంటర్ ను నా చేతుల మీదుగా ఈరోజు దసరా పండుగ రోజు ప్రారంభించడం అనేది శుభ పరిణామం అని వ్యాపారంలో నాణ్యత,నమ్మకంతో కస్టమర్స్ ను ఆకర్షించాలని నంద్యాలలో అందుబాటులో ఉండే కాలనీ స్టేట్ బ్యాంక్ కాలనీ అని కావున ప్రజలందరూ ఈ చికెన్ సెంటర్ ను వినియోగించుకోవాలని కోరుతున్నాను తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్,రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు నరహరి విశ్వనాధ్ రెడ్డి, టిడిపి నాయకులు 19 వార్డ్ షేక్ మున్న, జనసేన నాయకులు దండు మురళీకృష్ణ, మరాచు గురు బాబు,తదితరులు కూటమినేతలు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన మేడ మురళీధర్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:**
శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బిజెపి నాయకులు మేడా మురళీధర్ ను నియమించారు.ఇప్పటికే శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ క పోతుగుంట రమేష్ నాయుడు ను నియమించింది. నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ప్రతిష్టాత్మకంగా పట్టుబట్టడంతో అధిష్టానం శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా మేడా మురళీధర్ ను నియమించారు.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు గా అభిరుచి మధు బాధ్యతలు చేపట్టిన తర్వాత నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంది అనడానికి ఇదొక నిదర్శనం..కూటమి ప్రభుత్వం బిజెపి పార్టీని కలుపుకోకపోయినా జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు చేస్తున్న సేవా కార్యక్రమాలు,పార్టీ ఆదేశాలు తూచా తప్పకుండా సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తుండడంతో బిజెపి పార్టీలో ఉన్న కార్యకర్తల్లో జోష్ పెరిగిపోతుంది.శ్రీశైలం దేవస్థానంలో చైర్మెన్,ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బిజెపి పార్టీకి చెందిన వారిని



నియమించడంతో నంద్యాలలో సంబరాలు మొదలయ్యాయి.మేడ మురళీధర్ గతంలో కౌన్సిలర్ గా పనిచేశారు.మంచి మనసున్న వ్యక్తి కావడం బిజెపి పార్టీని కొన్నేళ్లుగా నమ్ముకోవడం ఊహించని పదవి రావడం అదృష్టంగా భావిస్తున్నారు.రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ నంద్యాలకు వచ్చిన సమయంలో నంద్యాల జిల్లాలో పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలకు ఊహించని పదవులు వస్తాయని ఆనాడు చెప్పిన మాటా ఈ రోజు నిజమైందని బిజెపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఆనందానికి కా రణం జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు నే అని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నెల 16 న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం కు వచ్చే లోపు మరెన్ని పదవులు వస్తాయి అని చర్చించుకోవడం విశేషం....ప్రధాని శ్రీశైలంలో వరాల జల్లులకు నంద్యాల జిల్లా తడసిమోపుడవడం ఖాయం. .ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు శ్రీశైలం అభివృద్ధికి 5 వేల కోట్లతో అభివృద్ధికి నిధులు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

## మత్స్య శాఖ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో జి.ఎస్.టి పై అవగాహన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03:**
సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ పై మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య రంగంలో ఉన్నవారికి శుక్రవారం అయ్యలూరు ఆక్వా క్లస్టర్, కమ్యూనిటీ హాలు ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి %+%. హీరా నాయక్, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.
జిల్లా మత్స్య శాఖ అధికారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టిని నాలుగు స్లాబ్ ల నుండి రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందన్నారు. దీనితో సామాన్య ప్రజలకి ఊరట లభించిందని, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిందన్నారు.
వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం "రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట" గా నిలుస్తుందని చెప్పారు. జీఎస్టీ తగ్గుదలతో మత్స్య రంగానికి గొప్ప ఊరట లభించిందని అన్నారు.
12, 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గిందని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గుదలతో ప్రపంచ విపణిలో తమ ఉత్పత్తులు పోటీ పడే అవకాశాలు పెరుగుతాయని, విలువ ఆధారిత ఉత్పత్తులు చేపట్టవచ్చని అన్నారు.
ఆక్వా రంగంలో సుస్థిరత సాధించుటకు మంచి అవకాశం ఉందని తెలిపారు. శుద్ధి చేసిన, ప్రిజర్వ్ చేసిన ఉత్పత్తులకు కూడా జిఎస్టి తగ్గుదల వర్తిస్తుందన్నారు. రైతు ఆదాయం పెరుగుటకు దోహదం చేస్తుందని అన్నారు.
సముద్ర ఉత్పత్తులకు మరింత ఊతం ఇస్తుందని



చెప్పారు.
చేప నూనెలు 12 నుండి 5 శాతంకు,
ఆక్వాకల్చర్ కు అవసరమైన వస్తువులపై,12, 18 శాతం నుండి 5 శాతంకు
చేపల వేట పరికరాలపై
12 నుండి 5 శాతంకు,
చెరువులలో ఉపయోగించే రసాయనాలు
12, 18 శాతం నుండి 5 శాతంకు, కంపోస్టింగ్ యంత్రాలు12 నుండి 5 శాతంకు,
ఆహార శుద్ధిలో జాబ్ వర్క్ సేవలను 12 నుండి 5 శాతంకు తగ్గిందని చెప్పారు.
దేశ మత్స్య, ఆక్వాకల్చర్ రంగ ఆహారం, పోషక భద్రత, రైతు ఆదాయాలు, గ్రామీణ జీవనోపాధి, ఎగుమతులకు గణనీయంగా దోహదపడుతుందని హీరా నాయక్ వివరించారు.
ఈ సంస్కరణల వలన చేపల రైతులు, ఆక్వాకల్చరిస్టులు, చిన్న తరహా మత్స్యకారులు అందరికీ ఆర్థికముగా లాభం చేకూరుతుందని తెలియజేశారు.



దేశ మత్స్య, ఆక్వాకల్చర్ రంగ ఆహారం, పోషక భద్రత, రైతు ఆదాయాలు, గ్రామీణ జీవనోపాధి, ఎగుమతులకు గణనీయంగా దోహదపడుతుందని ఈ సంస్కరణల వలన చేపల రైతులు, ఆక్వాకల్చరిస్టులు, చిన్న తరహా మత్స్యకారులకు లబ్ది చేకూరుతుందని హీరా నాయక్ వివరించారు మరియు ఈ కార్యక్రమంలో వాణిజ్య పనుల శాఖ తరపున అసిస్టెంట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ, శ్రీ. లక్మి నాయక్ మరియు శ్రీమతి. చందన హర్ష, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ, శ్రీమతి. సునీత రెడ్డి మరియు ఎ.సి.టి.ఓ శ్రీ.డి అబ్దుల్ రషీద్ మరియు మత్స్య అభివృద్ధి అధికారులు శ్రీ డా. డి. పామన్న, బి.విజయరాజు , మరియు విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్స్ మరియు అయ్యలూరు గ్రామ పెద్ద టీడీపీ నాయకులు శ్రీ, ఐ. త్రీలింగేశ్వర రెడ్డి మరియు పంచాయతీ సెక్రటరీ అయ్యలూరు, ఆక్వా ఫార్మర్ శ్రీ. దస్తగిరి మరియు వివిధ సహకార సంఘాల అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయడం జరిగినది.

## మహానందిలో ముగిసిన దసరా ఉత్సవాలు.

**ఆకట్టుకున్న నృత్యాలు. -భక్తి శ్రద్ధలతో శమీ పూజలు.**



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 03:**
మహానంది క్షేత్రంలో 11 రోజులు పాటు జరిగిన దసరా కామేశ్వరీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం పూర్ణాహుతితో ముగిసాయి. ముందుగా ఆలయంలో వేదపండితులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక దసరా పూజలు నిర్వహించారు. యాగశాల మంటపంలో ఆలయ ఈవో ఎన్ శ్రీనివాస రెడ్డి చేత యాగాలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి జరిపారు. సాయంకాలం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహానంది సమీపంలోని ఈశ్వర్‌నగర్ కాలనీలో జమ్మి చెట్టు వద్దకు ఉత్సవమూర్తులను మేళతాళాలతో తీసుకొచ్చి గ్రామోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్నెంట్స్ , టెంపుల్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.
ఆకట్టుకొన్న దసరా వేషధారణలు మహానందిలో జరిగిన విజయదశమి వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన యువకులు దసరా వేషాలు వేశారు. ఆలయం ముందు భాగంలో శక్తి, భద్రకాళి, మహిషాసురమర్దిని అలంకరణలతో నృత్యాలు నిర్వహించారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి పూజలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 03:**
మహానంది పుణ్యక్షేత్రంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గడి ప్రవీణ్ కుమార్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం వీరికి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించండి.

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. -డాక్టర్ .వెంకటరమణ ఆకస్మిక తనిఖీ.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 03:** స్థానిక ఆసుపత్రి.మండలం పరిధిలో శుక్రవారం నాడుపి.హెచ్.సి డాక్టర్లు సమ్మెలో ఉన్నందున కొత్తగా నియ మించిన డాక్టర్ల హాజరును పరిశీలించారు.వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధుల గురించి జ్వరం కేసులు టైఫాయిడ్ మలేరియా డెంగు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో సరిపడినన్ని మందులను నిలువ ఉంచుకోవా లని, కాలం తీరిన మందులను తీసివేయాలని సూచించారు.లేబరేటరీల్లో మలేరియా డెంగ్యూ పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. కుక్క కాటు, పాముకాటు, మరియు పాయిజనింగ్ కేసులకు సంబంధించిన మందులను పరిశీలించారు.అత్యవసర కేసులను జిల్లా ఆసుపత్రికి రిఫేర్ చేయాలని సూచించారు.గత నెలలో జరిగిన ఆసుపత్రి ప్రసవాలను గురించి ఆరా తీయగా పీహెచ్సీలో ఏడు డెలివరీలు నిర్వహించినట్టు సిబ్బంది తెలిపారు. పుట్టిన పిల్లలందరికీ జీరో వ్యాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. డాక్టర్ అఫ్రూజ్ భాను, స్టాఫ్ నర్స్ పునీత,ఫార్మసిస్ట్ రాజేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి వసంత మరియు అవంతి పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 03:**మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ వాస్తవ్యులు యలమంచిలి నవీన్,నాగిని దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,500 లక్ష భక్తితో ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి కి అందజేశారు. విరాళంగా అందజేసిన దాతలను ఈవో అభినందించి, బాండులను, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

**అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు.



స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో
పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

---------------

# విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

## పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు -యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్

వాషింగ్టన్,**అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ



భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్,ౖ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు. అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే.
విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు.
ఈ నిబంధనలు ఏమేరకు అమలుచేస్తున్నారనే అంశాన్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను సమీక్షించి తెలుసుకొంటుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ లబ్దిని రెండేళ్లపాటు ఆపేస్తారు.

-----------------

# ఇక వెంటనే చెక్ క్లీయరెన్స్

## ఆర్‌బిఐ సూచనలతో బ్యాంకుల అమలు

## నేటి నుంచే అమల్లోకి కొత్త విధానం

ముంబై,**అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**



చెక్కు వినియోగదారుకలు ఆర్‌బిఐ శుభవార్త చెప్పింది. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులొచ్చాయి. ఈ క్రమంలో చెక్‌ల క్లీయరెన్స్‌ను కూడా గంటల్లో పరిష్కరించే వ్యవస్థ ఆందుబాటులోకి వచ్చింది. శనివారం నుంచి ఇక చెక్ క్లీయరెన్సులు వెంటలనే అమలవుతాయి. ఏదైనా చెక్కు క్లియర్ అవ్వాలంటే ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇకపై ఈ సమయం గణనీయంగా తగ్గనుంది. అక్టోబర్ 4 నుంచి కొన్ని గంటల్లోనే చెక్కు క్లియర్ కానుంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు శనివారం నుంచి దీన్ని అమలు చేయనున్నాయి. చెక్కులు క్లియర్ చేయడానికి అయ్యే సమయాన్ని గంటల వ్యవధిలోకి తగ్గించేందుకు ఆర్‌బీఐ కంటిన్యూస్ క్లియరింగ్ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో చెక్కు సమర్పించిన గంటల వ్యవధిలోనే క్లియర్ అవుతుంది. ఈ విధానంలో వ్యాపార వేళల్లో చెక్కుల స్కానింగ్, సమర్పణ, క్లియరింగ్ అనేవి నిరంతరాయంగా సాగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు చెక్కులు సమర్పించవచ్చు. సాయంత్రం 7 గంటల్లోపు క్లియర్ అవుతాయి. అంటే చెక్కు ఉదయం డిపాజిట్ చేస్తే అదే రోజు సాయంత్రానికల్లా నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ అయిపోతుంది. సంబంధిత చెక్కును ఆమోదించడమో, తిరస్కరించడమో ఏదైనా సరే సాయంత్రం ఏడుకల్లా జరిగిపోవాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. మొత్తం రెండు దశల్లో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేజ్-1లో భాగంగా సాయంత్రం 7 గంటల్లోపు గడువు నిర్దేశిరచగా.. ఫేజ్-2లో కేవలం మూడు గంటల్లోనే చెక్కు క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో దశ ప్రారంభమవుతుంది. అంటే బ్యాంకు పనివేళల్లో ఎప్పుడు చెక్కు సమర్పించినా మూడు గంటల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. అంటే ఉదయం 10 గంటలకు చెక్కు సమర్పిస్తే మధ్యాహ్నం ఒంటిగంటకల్లా దాన్ని బ్యాంకులు క్లియర్ చేయాల్సి ఉంటుందన్నమాట. దీనికోసం మునుపటిలా రోజులతరబడి వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

## ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా -కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, **అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు



ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# సిబిఐ విచారణకు తిరస్కరణ

## కరూర్ తొక్కిసలాట ఘటన -సిట్ విచారణకు హైకోర్టు ఆదేశం



చెన్నై,**అక్టోబర్ 3 ఆంధ్ర ప్రగతి:**
తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందిన విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలని మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.విచారణ ప్రారంభ దశలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయస్థానాలను రాజకీయ వేదికలుగా మార్చకూడదని హెచ్చరించింది. ప్రభుత్వాలతో పాటు ప్రజలకూ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించింది. ముఖ్యంగా ఇలాంటి పెద్ద సమావేశాలకు హాజరుకావడానికి ముందుగా ఆలోచించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. రూర్ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, అవసరమైతే తదుపరి దశలో సరైన చర్యలు తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు భంగం కలిగించే సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించింది. అలాగే ఘటనపై సిట్ విచారణకు ఆదేశించింది.

# భారీ ఆధిక్యం దిశగా భారత్

## రాహుల్, జురేల్, జడేజా సెంచరీలు
## విండీస్ పై పూర్తి ఆధిపత్యం
## 162 పరుగులకే విండీస్ ఆలౌట్
## అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో తొలి టెస్ట్





వెస్టిండీస్‌పై నిప్పులు చెరిగిన సిరాజ్..ఈ మ్యాచ్‌లో జడ్డు సెంచరీతో అదరగొట్టాడు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టిన జడ్డూ, మరోసారి తన ఫామ్ చాటుకున్నాడు. ఈ క్రమంలోనే అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో కరేబియన్ బౌలర్ జోమెల్ వారికన్ వేసిన బంతి, జడేజా అద్భుతమైన సిక్స్‌గా మలిచాడు. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో 78వ సిక్స్. ఎంఎస్ ధోని కూడా టెస్టుల్లో 78 సిక్సర్లే సాధించాడు. ఆ తర్వాత మరో సిక్స్‌తో ధోనిని అధిగమించాడు. ప్రస్తుతం జడ్డూ 79 సిక్స్‌లతో ఉన్నాడు. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (88 సిక్స్‌లు), రిషభ్ పంత్ (90 సిక్స్‌లు), వీరేంద్ర సెహ్వాగ్ (91 సిక్స్‌లు) మాత్రమే జడేజా కంటే ముందున్నారు. వీరిలో రిషభ్ పంత్ ఒక్కడే ఇప్పటికీ టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. అయితే, ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో గాయపడిన పంత్, ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌లో ఆడటం లేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్ అద్భుత శతకంతో సత్తా చాటాడు. మొదటి రోజు అర్ధశతకం పూర్తి చేసిన అతడు, రెండో రోజు లంచ్‌కు కొద్ది నిమిషాల ముందు 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. 190 బంతుల్లో అతడు సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు ఉన్నాయి. టెస్టుల్లో అతడికిది 11వ సెంచరీ. కానీ స్వదేశంలో మాత్రం రెండో శతకమే. ఇంతకుముందు 2016లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. అయితే, లంచ్ తర్వాత బ్యాటింగ్‌కు తిరిగి వచ్చిన రాహుల్, ఒక్క పరుగు కూడా జోడించకుండా పెవిలియన్‌కు చేరాడు. అంతకుముందు, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 100 బంతుల్లో 50 పరుగులు చేశాడు. అంతకుముందు టాస్ నెగ్గిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ భారత బౌల్లర్లు తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో విండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జస్టిన్ గ్రేవ్స్ (32 పరుగులు) టాప్ స్కోరర్. ఓపెనర్లు జాన్ కాంమెల్ (8), చందర్‌పాల్ (0) స్వల్ప స్కోర్లు చేశారు. అలిక్ (12), బ్రెండన్ కింగ్ (13), రోస్టన్ ఛేజ్ (24), షయ్ హెూప్ (26), పెర్రి (11), వారికన్ (8), లేన్ (1) అందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4, జస్ప్రీత్ బుమ్రా 3, కుల్దీప్ 2, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్లు దక్కించుకున్నారు. మిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. టాస్ ఓడి బౌలింగ్‌కు దిగిన టీమిండియాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. తన తొలి స్పెల్‌లోనే సిరాజ్ 3 వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. దాంతో సిరాజ్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురుస్తోంది. సిరాజ్ ధాటికి వెస్టిండీస్ 90 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. సిరాజ్‌తో పాటు కుల్దీప్ యాదవ్, బుమ్రా చెరో వికెట్ తీసారు. ఈ మ్యాచ్ ఆరంభంలోనే తేజ్‌నారాయణ్ చందర్‌పాల్(0)ను సిరాజ్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే జాన్ కాంప్‌బెల్(8)ను జస్ప్రీత్ బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన బ్రాండన్ కింగ్(13)ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేసిన సిరాజ్.. ఆచితూచి ఆడిన అలిక్ అథనాసియస్(12)ను క్యాచ్ ఔట్‌గా వెనక్కిపంపాడు. అతను కొట్టిన షాట్ నేరుగా స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ చేతిలో పడింది.దాంతో వెస్టిండీస్ 42 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రోస్టన్ ఛేజ్(22 బ్యాంటింగ్) షైహెూప్(26) ఆచితూచి ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. 48 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పిన్నర్లను రంగంలోకి దించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకున్న కుల్దీప్ యాదవ్ తన రెండో ఓవర్‌లోనే షైహెూప్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ అనంతరం అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు.ఇంగ్లండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన సిరాజ్.. అదే జోరును సొంతగడ్డపై కొనసాగిస్తున్నాడు. సొంతగడ్డపై సిరాజ్ రాణించలేడనే విమర్శలను తుడిచిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా 2-2తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శనతో టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ పర్యటనలో అతను ఐదు టెస్ట్‌లు ఆడి 23 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్5 వికెట్ల ఘనతను అందుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుతం సిరాజ్ వికెట్లకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా..

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. టెస్ట్‌ల్లో సొంతగడ్డపై అత్యంత వేగంగా 50 వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా జవగళ్ శ్రీనాథ్‌తో సమంగా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలో అతను కపిల్ దేవ్ రికార్డ్‌ను అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో మూడు వికెట్లు తీయడం ద్వారా బుమ్రా ఈ ఫీట్ సాధించాడు.బుమ్రా, జవగళ్ శ్రీనాథ్ 24 ఇన్నింగ్స్‌ల్లో సొంతగడ్డపై 50 టెస్ట్ వికెట్లు సాధించారు. కపిల్ దేవ్ 25 ఇన్నింగ్స్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. అయితే సొంతగడ్డపై బుమ్రాదే అత్యుత్తమ యావరేజ్ కావడం విశేషం. 17 యావరేజ్‌తో బుమ్రా 50 వికెట్లు పడగొట్టగా.. రిచీ బెనాడ్ 18.38 యావరేజ్‌తో బుమ్రా తర్వాతి స్థానంలో ఉన్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 200 వికెట్ల మైలురాయి అందుకునేందుకు బుమ్రా దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం అతను 173 వికెట్లతో నిలిచాడు. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో అతను ఈ మైలురాయి అందుకునే అవకాశం ఉంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహెూప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ ఇన్నింగ్స్ రెండు సెషన్లలోనే ముగిసింది.

# కేఎల్ రాహుల్ కొత్త మైలురాయి

భారత టెస్ట్ జట్టు ఓపెనర్ కేఎల్ రాహుల్ తన అద్భుతమైన ఫామ్‌ను మరోసారి నిరూపించుకున్నాడు. అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో నిలకడగా రాణించడం ద్వారా 2025లో టెస్ట్ క్రికెట్లో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొత్త మైలురాయిని చేరుకున్నాడు. ఈ సెంచరీతో కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌కు చెందిన బెన్ డకెట్‌ను వెనక్కి నెట్టేశాడు.ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్, కేఎల్ రాహుల్ ఇద్దరూ పరుగుల వేటలో పోటీ పడ్డారు. అహ్మదాబాద్ టెస్ట్ ప్రారంభానికి ముందు 2025లో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ల జాబితాలో డకెట్ 602 రన్స్‌తో మొదటి స్థానంలో ఉన్నాడు. అయితే వెస్టిండీస్‌పై రాహుల్ అద్భుతమైన సెంచరీ సాధించడంతో, అతను మొత్తం 649 పరుగులతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో రాహుల్ ఈ ఏడాది అత్యుత్తమ టెస్ట్ ఓపెనర్ అనిపించుకున్నాడు.అహ్మదాబాద్ టెస్ట్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కేఎల్ రాహుల్ 114 బంతుల్లో 6 బౌండరీలతో 53 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో రోజు ఆటలోనూ అద్భుతంగా ఆడిన కేఎల్ రాహుల్, తన కెరీర్‌లో 11వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.కేఎల్ రాహుల్, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి తొలి వికెట్‌కు 68 పరుగులు జోడించి భారత్‌కు శుభారంభం అందించాడు. జైస్వాల్ 54 బంతుల్లో 7 బౌండరీలతో 36 పరుగులు చేసి ఔటయ్యాడు.ఓపెనర్‌గానే కాకుండా 2025 సంవత్సరంలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కూడా కేఎల్ రాహుల్ మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జింబాబ్వేకు చెందిన సీన్ విలియమ్స్ మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో లీడ్స్‌లో 137 పరుగులు, లార్డ్స్‌లో సెంచరీ సాధించిన కేఎల్ రాహుల్.. తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించడం భారత టెస్ట్ జట్టుకు గొప్ప బలంగా మారింది.




# ధోనీ సరసన జడేజా.. టెస్టుల్లో అరుదైన ఘనత



భారత సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. టెస్టుల్లో లెజేండరీ వికెట్ కీపర్ ఎంఎస్ ధోనీ సరసన నిలిచాడు. ఈ ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్లలో ధోనీ సరసన జడ్డూ చేరాడు. తాజాగా అహ్మదాబాద్ లో జరుగుతున్న తొలి టెస్టులో 5 సిక్సర్లు కొట్టిన జడేజా.. తన కెరీర్లో 78వ సిక్సర్ ను సాధించాడు. దీంతో ధోనీ సరసన నిలిచాడు. ఈ మ్యాచ్ లో జడేజా అజేయ సెంచరీ (176 బంతుల్లో 104 బ్యాటింగ్, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇక క్లాసిక్ ఫార్మాట్ లో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్, మాజీ విధ్వంసక ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. వీరిద్దరూ కెరీర్లో 90 సిక్సర్లు బాది అగ్రస్థానంలో నిలిచారు. వారి తర్వాత స్థానంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 88 సిక్సర్లతో నిలిచాడు. ఇక తొలి స్థానంలో ఉన్న పంత్ గురించి తెలిసిందే. పరిస్థితులు ఎలా ఉన్న తనదైన శైలిలో ధనాధన్ ఆటతీరుతో అభిమానులను అలరిస్తాడు. కేవలం 27వ పడిలోనే , ఆడిన 47 టెస్టుల్లోనే పంత్ ఈ ఘనత సాధించాడు. మరో మ్యాచ్ ఆడితే తనే అత్యధిక సిక్సర్లు బాదిన ఇండియన్ క్రికెటర్ గా రికార్డు సాధించడంతోపాటు వంద సిక్సర్ల మార్కును కూడా అతి త్వరలో చేరుకుంటాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఫార్మాట్ ఏదైనా కానీ, సిక్సర్లను మంచి నీళ్లు తాగినట్లుగా బాదడం సెహ్వాగ్ శైలి.. సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ సెంచరీ ఇలా మైలురాయిని సమీపించినప్పుడు కూడా సిక్సర్లు బాది, ఆ మార్కును చేరుకున్న అరుదైన ఆటగాడు సెహ్వాగ్.

# ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మీరాబాయి అద్భుతం



వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో భారత స్టార్ మహిళా వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను అద్భుత ప్రదర్శన చేసింది. 48 కిలోల విభాగంలో మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకుంది. నార్వేలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీలో మీరాబాయి చాను మొత్తం 199 కిలోల( స్నాచ్ లో 84 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 115 కిలోలు) బరువు ఎత్తింది. గతంలో రెండు సార్లు మెడల్ సాధించిన ఈ టోర్నమెంట్‌లో ఇప్పుడు మరోసారి అదరగొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో స్వర్ణాన్ని కోల్పోయి, వెండి పథకంతో ముగించింది. మీరాబాయి స్నాచ్‌లో తన మొదటి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తింది. అయితే, తర్వాత రెండు లిఫ్ట్‌లను 87 కిలోల వద్ద తడబడింది. దీంతో ఆమె పోడియం ఫినిషింగ్ కోసం పోటీలో ఉండటానికి క్లీన్ అండ్ జెర్క్‌లో 110 కిలోలకు పైగా వెయిట్ చేయాల్సి వచ్చింది. అయితే మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్‌లో రాణించింది. 109 కిలోల బరువుతో ప్రారంభించి, 112 కిలోలకు మెరుగుపడి, 115 కిలోల లిఫ్ట్‌తో ముగించింది. ఈవిధంగా ఆమె మొత్తం 199 కిలోల బరువు ఎత్తి సిల్వర్ సొంతం చేసుకుంది. ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్-గమ్ 213 కిలోలు ఎత్తి వరల్డ్ రికార్డు సాధించి, గోల్డ్ మెడల్‌ను గెలుచుకుంది. మీరాబాయికి 2022 ఎడిషన్‌లో విజయం తర్వాత ప్రస్తుతమిది రెండో సిల్వర్ మెడల్. మొత్తం మీద, ఈ ఈవెంట్‌లో ఇది మీరాబాయ్‌కు మూడో పతకం. 2017లో జరిగిన ఈ ఈవెంట్‌లో ఆమె బంగారు పతకాన్ని సాధించింది. ఓవరాల్‌గా ఆమెకు ఇది 14వ ఇంటర్‌నెష్నల్ మెడల్. తన ఖాతాలో 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, కామన్వెల్త్ క్రీడల్లో మూడు పతకాలు (2018, 2022లో స్వర్ణం, 2014లో రజతం), కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో అయిదు (నాలుగు స్వర్ణాలు, ఒక రజతం), 2020 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఒక బ్రాంజ్ పతకం, 2016 దక్షిణాసియా క్రీడల్లో ఒక గోల్డ్ ఉన్నాయి. లవ్‌ప్రీత్ సింగ్, గతంలో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత వెయిట్‌లిఫ్టర్‌గా, ఇప్పుడు పురుషుల బృందానికి నాయకత్వం వహిస్తున్నాడు. అజిత్ నారాయణ, అజయ్ బాబు వల్లూరి ఇద్దరూ కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు గెలిచిన విజయవంతమైన క్రీడాకారులు.భారత బృందం (2025 వరల్డ్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్):మహిళలు:మీరాబాయి చాను (48 కిలోలు)కోయెల్ బార్ (53 కిలోలు)బింద్యారాణి దేవి సోరోఖైబం (58 కిలోలు)నిరుపమా దేవి సేరామ్ (63 కిలోలు)హర్జిందర్ కౌర్ (69 కిలోలు)వన్షిత వర్మ (86 కిలోలు)మెహక్ శర్మ (86 కిలోలు పైన)పురుషులు:రిషికాంత్ సింగ్ చనంబం (60 కిలోలు)ముత్తుపాండి రాజా (65 కిలోలు)అజిత్ నారాయణ (71 కిలోలు)అజయ్ బాబు వల్లూరి (79 కిలోలు)అభిషేక్ నిపానే (88 కిలోలు)దిల్బాగ్ సింగ్ 94 కిలోలు)లవ్‌ప్రీత్ సింగ్ (110 కిలోలు పైన)

# బంగ్లా చేతిలో చిత్తుగా ఓడిన పాకిస్థాన్



025 మహిళల వరల్డ్ కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. 130 పరుగులు ఛేదనను బంగ్లా జట్టు 31.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 38.3 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది.టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన పాక్ మహిళా బ్యాటర్లకు బంగ్లా బౌలర్లు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాక్ మహిళల జట్టును 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. రమీన్ షమీమ్ (23), ఫాతిమా సనా (22), మునీబా అలీ (17), దయానా బేగ్ (16), సిద్రా నవాజ్(15) అలియా రియాజ్ (13) ఇలా ఏ ఒక్కరూ బ్యాటింగ్‌లో బంగ్లా మహిళా బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. షోర్నా అక్తర్ మూడు వికెట్లు తీయగా, మరూఫా అక్తర్, నహిదా అక్తర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిషితా అక్తర్, ఫాతిమా, రబేయా ఖాన్‌లు తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఫర్గానా (2), షర్మిన్ అక్తర్ (10) తక్కువ పరుగులకే ఔటయ్యారు. ఈ క్రమంలో రుబియా హైదర్ అర్ధశతకంతో (54బీ 77 బంతుల్లో 8ఐ4) రాణించడమే కాకుండా నాటౌట్‌గానూ నిలిచింది. నిగర్ సుల్తానా (23), శోభన మోస్తరీ (24) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. పాక్ బౌలర్లలో ఫాతిమా, దయానా బేగ్, రమీన్ షమీమ్ తలో వికెట్ తీశారు.

# నానితో సినిమాకు సుజిత్ క్లాప్



ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.

## మన శంకర వరప్రసాద్‌గారులో
# ఉదిత్ నారాయణ్ పాట




కమర్షియల్ హంగులతో చక్కటి వినోదాన్ని పంచే దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' తీసి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక ఇందులోని 'గోదారి గట్టుమీద' పాటను రమణ గోగులతో పాడించి నేటి యువతరాన్ని సైతం కట్టిపడేశారు. ఇప్పుడు అలనాటి క్రేజీ గాయకుడు ఉదిత్ నారాయణ్‌తో మేజిక్ క్రియేట్ చేసేందుకు అనిల్ రావిపూడి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమాను తీసుకొచ్చేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉదిత్ నారాయణ్‌తో ఓ పాట పాడిస్తున్నారు. 90 దశకం చివరిలో 2000 సంవత్సరం తర్వాత వచ్చిన తెలుగు సహా ఇతర భాషల్లో ఉదిత్ నారాయణ్ స్వరం శ్రోతలను ఓ ఊపు ఊపేసింది. మరీ ముఖ్యంగా తెలుగులో ఆయన పాటలకు విశేషమైన క్రేజ్ ఉండేది. చిరంజీవి నటించిన చిత్రాల్లోని 'రామ్మా చిలకమ్మా..', 'కైకలూరి కన్నె పిల్ల..', 'వానా వానా వెన్నెల వానా...' వంటి పాటలను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. అవి ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. ఇప్పుడు మరోసారి 'మీసాల పిల్ల' అంటూ తన స్వరంతో అలరించబోతున్నారు. దీనికి చిరంజీవి డ్యాన్స్, గ్రేస్ తోడైతే వెండితెరపైన నిజంగా సంక్రాంతి సందడే.

## 'అరుంధతి'లో
# అనుష్క లా తిరగబడాలి!



లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో నటించాలని ఆశ పడనది ఎవరు? నటిగా ప్రయాణం మొదలు పెట్టిన హీరోయిన్లు అంతా ఓ స్టేజ్కి వచ్చిన తర్వాత ఉమెన్ సెంట్రిక్ చిత్రాల పై ఓపెన్ అవుతుంటారు. వాటిలో ఎలాంటి పాత్రలు పోషించాలన్నది రివీల్ చేస్తుంటారు. కమర్శియల్ చిత్రాలకంటే బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటితే వచ్చే గుర్తింపు మరింత ప్రత్యేకమైనదిగా భావిస్తారు. ఈనేపథ్యంలో కొంత మంది భామలు నాయిక ప్రాధాన్యం గల చిత్రాలను డ్రీమ్ ప్రాజెక్ట్ లను గానూ భావిస్తుంటారు. తాజాగా అందాల రాశీఖన్నా కూడా తన డ్రీమ్ ప్రాజెక్ట్ ఎలా ఉండాలి? అన్నది రివీల్ చేసింది. అరుంధతి%-%లో అనుష్క శెట్టి పోషించిన పాత్రల్లో కనిపించాలని ఉందని తెలిపింది. అలాంటి పాత్రల్లో నటించాలనే ఆశ ఆ సినిమా చూసినప్పటి నుంచి కలిగిందంది. అంతకు ముందు యాక్షన్ చిత్రాలు...మైథలాజికల్ చిత్రాలు చేయాలని ఉండేదని కానీ %-%అరుంధతి%-% తర్వాత ఆలోచన మారినట్లు తెలిపింది. అలాగని ఆ తరహా చిత్రాలకు దూరం కానని...అవకాశం వస్తే వాటిలోనూ నటించాలని ఉందని వెల్లడించింది. అలాగే తనకు ధైర్యం, తెగువా ఎక్కువే అంది. ఎలాంటి పరిస్థితులునైనా ధైర్యంగా ఎదుర్కుంటానంది. తనని భయ పెట్టడం..బెదిరించడం అంత సులభం కాదంది. తనలో కూడా దుర్గామాత, పార్వతిలు ఉన్నారంది. వాళ్లలో ఉండే ప్రేమ, దయగుణంతో పాటు ఆవేశం, ఆగ్రహం ఇలా ప్రతీ భావోద్వేగం తనలో కూడా ఉన్నాయంది. సాధారణంగా కోపం రావడం తక్కువే అయినా వస్తే మాత్రం శివ తాండవం ఆడేస్తానంది. కళ్ల ఎదుట ఎదైనా అన్యాయం జరిగితే దానిపై ఫైట్ చేయడానికి ఎంత మాత్రం వెనకడుగు వేయనంది. అలా తన దృష్టికి వచ్చిన చాలా సమస్యల్ని పరిష్కరించినట్లు తెలిపింది. %ూశ్రీంశీ =ఘుం% - శోభిత స్పెషల్ పోస్ట్.. అలా అనేసుకుందేంటి? %ూంజవతీఅంవఎవత్% అలాగే ఇండస్ట్రీలో నో చెప్పడానికి కూడా చాలా ధైర్యం కావాలంది. కెరీర్ ఆరంభంలో చాలా మంది చాలా సలహాలు ఇచ్చేవారని..ఇది కచ్చితంగా చేయాలని తనపై ఒత్తిడి తీసుకోచ్చే వారంది. కానీ అవతలి వారు ఎన్ని చెప్పినా? అప్పటికి ఊ కొట్టి ఆ తర్వాత తాను తీసుకునే నిర్ణయంపైనే ముందుకెళ్లినట్లు తెలిపింది. ఎలాంటి కథలు వచ్చినా అవి తన మనసుకు నచ్చితే తప్ప లేదంటే నిర్మొహమాటంగా నో చెప్పేస్తానంది. ఇప్పటి వరకూ పనిచేసిన అన్ని భాషల్లోనూ ఇదే తీరుతో ముందుకెళ్లినట్లు తెలిపింది

# ఆనాడు ఒక్క షో ప్రదర్శన కోసం కష్టపడ్డా
## కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతల అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2012లో 'తుగ్లక్' అనే సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రిషబ్ శెట్టి నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారి 2016లో 'రిక్కీ' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఆ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని అవార్డులు తెచ్చింది. ఇప్పుడు దీని ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'కూడా అదేస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే.

## బాలయ్య 'తాండవం' మొదలయ్యేది అప్పుడే..
# 'అఖండ 2' విడుదల తేదీ ఖరారు



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమా విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడింది. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. కొన్ని రోజుల క్రితం విడుదల చేసిన టీజర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే సినిమాను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల తేదీ పోస్టర్‌లో బాలకృష్ణ పొడవాటి జుట్టు, గడ్డంతో, ఒంటిపై రుద్రాక్ష మాలలతో, చేతిలో భారీ త్రిశూలం పట్టుకుని అఘోర గెటప్‌లో చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆయన వెనుక మంచుతో కప్పబడిన వాతావరణం ఈ లుక్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాలయ్య కుమార్తె ఎం. తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆది పినిశెట్టి ఒక శక్తివంతమైన పాత్రలో, హర్షాలీ మల్హోత్రా మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. తమన్ అందిస్తున్న నేపథ్య సంగీతం సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## మాస్టర్ ప్లాన్ తో..
# మాస్ రాజా అనార్కలి..!



మాస్ మహారాజ్ రవితేజ నెక్స్ట్ మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార నాగవంశీ నిర్మిస్తున్నారు. మాస్ జాతర సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. ధమాకా హిట్ పెయిర్ మరోసారి మాస్ ఆడియన్స్ కి జాతర శోభ తెచ్చేలా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో కాస్త కన్ఫ్యూజన్ ఏర్పడగా ఫైనల్ గా అక్టోబర్ 31న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈసారి మాస్ రాజా ఫ్యాన్స్ కి కచ్చితంగా మాస్ ఫీస్ట్ అంటున్నారు మేకర్స్. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్.. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ కిషోర్ తిరుమల డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. అనార్కలి టైటిల్ తో వస్తున్న ఈ సినిమాలో కెతిక శర్మ, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కిషోర్ తిరుమల సినిమాలన్నీ చాలా సైలెంట్ గా ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ గా ఉంటాయి. అతను మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చేయడం సంథింగ్ స్పెషల్ గా ఉంది. ఐతే ఈ సినిమా యూరప్ షెడ్యూల్ ఒక్కటి పెండింగ్ ఉందట. త్వరలోనే యూరప్ వెళ్లి అక్కడ లాంగ్ షెడ్యూల్ లో సినిమా పూర్తి చేస్తారట. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. అనార్కలి సినిమా రవితేజ సినిమాల్లో ప్రత్యేకమైన సినిమాగా మరోసారి రవితేజ వింటేజ్ డేస్ ని గుర్తు చేసేలా ఉంటుందని అంటున్నారు. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం.. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం నవంబర్ కల్లా అనార్కలిని కూడా పూర్తి చేసి జనవరి రిలీజ్ కు రెడీ అవ్వాలని ఫిక్స్ అయ్యారు మేకర్స్. రవితేజ అనార్కలి దూకుడు చూస్తుంటే కచ్చితంగా సినిమా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉంది.